# వరదరాజు పెండ్లి పాట

వాణీదేవి మదినిదలతు వరదరాజు బ్రస్తుతింతు - చారుమతిని దలతు సప్తసాగరమ్మునా
కంచివరదరాజు మీదనుంచి పాట సకలకీర్తి - యంచగను మనపాట ఎంచిపాడరే
కవులకెల్ల మేటియయి కాళిదాసు మదినిదలతు - కార్యంము కర్తయైన స్వామిదలచెదా
పెక్కు సూర్యమండలములు నొక్కచోట పొడిచినట్లు - చక్కనీ వరదరాజు చాయలెట్టివో
భుజా శంఖుచక్రాములు ధగాధగా మెరయగాను - పరగరెండువేలు స్త్రీలు రిచారులూ
అంత సముద్రూని తనయ హంసగమనా పేరుందేవి-నొవ్వ పెరుగుచుండె తనమందిరమ్మునా
తుమ్మెదాగుంపులనంగ తోయజాతీ కురులు - శింగిణీవిండ్ల బొమ్మలు చెలియబొమ్మలు
చెలియ తామరజుట్టు శేఖరించినట్టికర్మ - ఉర్వి అరటి స్తంభాలు అతివతొడలునూ
చుక్కలే సాగరములు సూర్యచంద్రూలవిందు - అక్కజముగ వియ్యమందె అతివకనులతో
పొన్నపూలు కోయుటాకు పోదమనుచు చెలులుగూడి - రాచపడుచుని పిలుతమనిరి రమణు
లందరూ
కుందరదన తల్లివద్ద కోమలాంగి వుండగాను - కన్నుసన్న జేసిపిల్చె కాంతవక్కతె
కేళించినవ్వి అపుడు క్రేడెనవ్వు ముద్దుపెట్టి - పూలుగొయ్య బోదువా పువ్వుబోణిరో
రాణివాసమెల్లవిడిచి రమణి తోట్లవెంటనేగ - భావ్యమా ఇది నీకు పద్మలోచనా
అనుచు తల్లిగారవించ వినక నా పేరుందేవి - కొంగుగట్టిన వరహాలన్ని పారజల్లెనూ
ఘల్లుఘల్లుమనుచు తన గజ్జెలందెలు రవముసేయ - మెల్లగ హారామూలు మ్రోగుచుండెను
తరుణిచేరు చుక్కబొట్టు నుదుట నాట్యమూలుసేయ - కొప్పునముడిచిన వూలదండ గునిసి
యాడెను
కన్యకా దిగులుజెంది జాలిపడ్డచందమున - తల్లిచేరదీసి అపుడు పోరుమానెనూ
తల్లిగర్భమపుడు కరిగి తనయతప్పు దెత్తుకొని - పూలుగోయ బోవుమాని బుజ్జగించెనూ
పన్నీటజలకమాడి చెంగావి చీరగట్టి - వన్నెమీర జడవేసె వనితవక్కతే
వారంపు సొమ్ముదెచ్చి భామరమ్మనిపిలచి - నీటుగాను శృంగారించె బోటివక్కతే
సారంపు చలిదిదెచ్చి సఖియ రమ్మానిపిలిచి - వెండివలెను చలిదినేబెట్టె వెలదికరమునా
పసిడి పావాలుదొడిగి పసిడికుండ చేతబట్టి - తీసుక చనుదెంచె నతివ నిందువదనలూ
ఆ రాత్రి రుద్రవీణ అతివలంతా మీటగాను - తక్తుగావించి తరుణులందరూ
సన్నపూల సురటిగాలి సఖియలంతా విసరుగాను - కుందరదన చేతులెత్తె గుణిసియాడగా
ఆడగానె అంతలోను అపుడు కంచి వరదరాజు - బోటివచ్చె అనుచును పొంచిజూచెను

ఇంత చక్కదనము గలది ఇందువదన ఎవ్వరనుచు - కనులతోటి మన్మధుని కాంతజూచెనే
చూడగానె అంతలోను సుందరీ చెలులగూడి - మగువలంతకలసి తమమందిరము కరిగిరి
అతివలంత నిలువగాను అందమూగ లేచివచ్చి - చందనంపు కొలనిలోకి చవుకలించిరి
వారు తీర్థములు జేసితే మను బుజ్జగింతమనుచు - వనరుగా పారుటాకులు కోసుకొనరే
ఒల్లనీ అరటాకులు ఒకరుపెట్టె రకములందు - మొల్లగంధీ ముద్దజేసి నొప్పుగిదరే
పోకపాత్తిళ్లు పరచి పొలతిపెట్టు జలములందు - నైవేద్యములు జేసిరా నెలతలందరూ
కరములూ కడుగుకొని కర్పూరంపు తాంబూలము - అతివకొక్క విరిబోణి మడచియిచ్చెను
బొడ్డెమల్లెలూ దెచ్చి అందముగ పాన్పుపరచి - ఇందుముఖులు ఇచ్చోట ఉంచిరందరూ
రాచలేమగనుక రాచపడుచుయనుచుయడిగినాము-తగినబహుమతియ్యవమ్మ పేరుందేవమ్మా
నవ్వి పేరుందేవి యపుడు నళినాతులాకునెల్ల - భాగాలు మాడలూ పంచిపెట్టునూ
కొలువుచాలించి లేచి పోదమనుసు పొన్ననూ - యినీళ్ళలోనికి చనిరా భామలందరూ
ఒక్కప్రొద్దు ఉందమనుచు ఒక్క ఆట ఆడమనుచు - అతివలంత పొన్నమాను నీడకరిగిరీ
వరదరాజు కరుణచేత పొన్నపూలు కోయుచుండ-గూడలాను నిండెనమ్మ కొమ్మలకప్పుడూ
బుజబుజా రేకులనుచు కోమలాంగు లాడుకొనిరీ - నాలుగు స్తంభాల ఆటలాడీరీ
ఆడగానే అంతలోను కంచి వరదరాజువచ్చి - బోటివచ్చెను అనుచు పొంచిచూచెను
పట్టుపట్టి మొలనుజుట్టి బంగారు చిక్కటమున - వనిత మొలనుజుట్టె కంచివరదుడప్పుడూ
చంద్రకావిగుడ్డ చెన్నమరగానె ఉంచి ముత్యాలచేల్ల - నా మొఖముతూగునూ
ఉరమునందు మెరయుచుండె కర్లమూల - చవుకప్రోప్పు కంఠహారములూ
చిలుకతాళి చంకతాళి యెలమిదాల్చెనూ
పరుగునా చనుదెంచి భామయెదుట నిలచుండి - చంకచాచి బెదరించె సఖియలందర్ని
అనుచు బెదరించగానె అతివలంత వణకుకొనుచు - నీళ్ళలోకిచనిరా భామలందరు
పోదురే పణతులార పొన్నపూలు సుంకమీక యేపుమీర మావనము కేలవస్తిరి
గూడకొక్క మాడయిచ్చి భామచనుదెంచు - మంచె పసిడిబొమ్మ కోపమేల పణతి నీకు
గొప్పకండ్ల వరదరాజు ధిక్కరించి చూడగానె - అతివలంత పొన్నమాను నీడకరిగిరీ
అప్పుడా పేరుందేవి కప్పుకొనుచు పయిటచెంగు - నొప్పిదముగబల్కె కంచివరదుతోడను
మునికొప్పు మొల్లచాయ తామర్లచాయ ముఖము - బొందు సంపెంగచాయ వనితచాయ
పలుకుపలుకు తేనే ధారలొలుకగానె చిలుకపలుకు - కలికిమోవి కంఠస్తానమం కానవచ్చెను
మాడపుచ్చుకొనాలేవు రూకపుచ్చుకొనాలేవు - మానితనకారాగి గాసుకొందువటర
రమణసుంకరీ యింత పోతరంపు మాటలేల - జాడజూచి వనములోకి జాణ అరుగునా
జాణవు నీవుగనుక సమరతాడ లేదు - గనుక జాడకట్టి వచ్చినారు జాణవందువా

వనిత జేబులోను వున్న జాలిమాకు సగముయిస్తె - జాడలేదు అనుచు వనములోకి అరిగెదా
కలికి చిలుక నెత్తికొని కంచిపురము కరుగవలె - వెలదులార మీరుచనరే వేగరమునా
శనివారమ్మ అని వనాభోజనము కోస్తె - ఘనము జేసి వోరియింత ఘాతు జేతువా
కోసినావు పువ్వులన్ని కోమలి సారజల్లుకొని - పుత్తడిబొమ్మ అప్పున చిక్కుపడెను
అట్టైతొలకరి మెరుపు హంసనడక లేడిచూపు - కలికి చిలుకల కాంతివనము తొలకరించెను
మచ్చకంతి చిక్కుపడక మరి వేగరమ్మున - బోయి చెలులతోను గల్చుకొనెను చంద్రవదనా
తమగూడలోని పువ్వులు తరుణిగూడ లోనెపోసి - భయముపడి గావించిరా సన్నుతాంగిని
కుంజరమ్మ అచ్చోట కొమర నెదురు వచ్చెననుచు - చెప్పవద్దనుచు పంతమ్ములాడిరి
ఆ కాంత లెల్లగూడి యేకాంతమాడుకొనిరి - అందరూకలిసి వారు అరిగిరప్పుడు
రవికెచుట్టు చుట్టుకొనుచు రమణి శిరస్సు నెత్తుకొనుచు-మగువదోడ్కొని మందిరమున కరిగిరీ
యెదురుగాను వచ్చి తల్లి గౌగలించుకొని - భయము దెలిపి గారవించె సన్నుతాంగికీ
ముద్దుముఖము గడిగి తల్లి ముత్యాల హారాళిచ్చి - తీర్థమాడి బుజ్జగించె సన్నుతాంగిని
పున్నామ చంద్రునిబోలు నీ మోము అదియేమొ-వన్నెకళలు తప్పియుండెవనిత నేర్సిృవా
అమ్మ కుంజరమ్మ మాకు అడ్డువచ్చెనొక్కచోట - వెరచుకోలేదు అనుచు వెలదిపలికెను
తనను ముందువరదరాజుకు అమ్మ పెళ్ళి సేయమనగ - అంత ధనపుకొండ మనపాలికొచ్చున
ఆ సదాశివుని బ్రహ్మ ఆ క్షణము పిలువనంపకూర్చె - సముద్రూని సుతను కోమలాంగిని
చనిరివారు సాగరముకు చనిరి వేగిరమునపోయి - ప్రియముచేసి కనకంపు పీఠబెట్టిరీ
వినవోయి సముద్రుడ మనవి వేడ్క వరదరాజులకును - కన్యకా అమ్మనడగ కదలి వస్తిమీ
వయసుకూడ లేదుగనుక వనితచిన్న పడుచుగనుక - వరదునికి నేడు పెళ్ళి చాయవచ్చునా
నిన్న చేలబట్టి వరదుడు నీ సుతను జూచి భ్రమసి - అన్నమింత జేయ కొరత నున్నవాడు
వట్టిమాటలాడవద్దు ఊరికెమమునంపవద్దు - చిత్తమెరిగి పెండ్లికాయత్త పడుడీ
మాసాలలోకెల్ల విశేషమయిన వైశాఖమాస - పంచమ్మినాడు మగువ పెండ్లి
లగ్న నిశ్చయంబు జేసి రమణికిపుడు బుజ్జగించి - నిర్భయముగ కంచపురము స్థలముకరిగిరీ
మూడుకోట్ల ఏనుగూలు భద్రగజములు మెరయగాను - పక్షివాహనంబురూపు డెక్కె
ముదమునా
గరుడపచ్చల పల్లకీలో కామాక్షమ్మ యెక్కెనపుడు-గరుడవాహనంబుయెక్కె కంచివరదుడు
నిబ్బరముగ అంతగలసి సాగరముతర్లిరాగ - సకలసురలు మోదమంది వచ్చిరప్పుడూ
ఆకాశమంత పందిళ్ళువేయగాను - భూములంతలేసి అరుగులే బాగవేసిరి
గుచ్చినముత్యాల తోరణంబులే గట్టి - గుచ్చనీ ముత్యాలు పళ్లెరముల నుంచిరి
మరునాడుదయమందు మరుజాము ప్రొద్దువేళ - హారికి వరదులాకు తీర్థములనుబోసిరీ

కన్యకపుడుశృంగారించి స్వామిసన్నిధినిఉంచి-పెండ్లికొడుకు నెదురుకొనిరి ప్రియముతోడనూ
జీలకర్ర బెల్లము చేడియ శిరస్సున ఉంచ - వరదరాజు శిరస్సున వనిత ఉంచెను
అగ్నిహోత్రు సాక్షిగాను అతివను పరిణయంబు జేసి-అగ్నిసాక్షి ప్రామాణమ్ము వారుజేసిరీ
అపరంజి తాళిబొట్టు ఆదిలక్ష్మి మోమునబెట్టె - కళలుమీర కాంతచంద్రునికళలు దేరెనూ
కనకంపు పళ్ళెరముల ఘనమయిన ముత్యాలు - అమరంగ తలంబ్రాలు అపుడుబోసిరి
అలసిసొలసి తలంబ్రాలు హర్ష మెప్పగానె బోసి - అఖిలబ్రహ్మ దినములు అది ఋషులయో
లాజహోమమువేల్చి రమణియపుడు బూజాగించి-పువ్వులుబుక్క వసంతమాడె కంచివరదుడూ
బంగరపు పళ్ళెములో పాలునెయ్యిదెచ్చియుంచి - అప్పగించె వరదులాకు మెప్పుతోడనూ
ఆ బాల హస్తమ్ముపాలల్లోనెవుంచి అప్పగించిరి - కామాక్షమ్మకు మెప్పుతోడను
నా మనవిచేకొమ్మి నా సుతను యేలుకొమ్మ - చేకొమ్మనుచు సుతనుచేతి కిచ్చిరి
ద్వారమందు నిలుచున్న మామగారికి మ్రొక్కి - ఖామనంపుమనుచు వారు పయినమ్ముజేసిరి
పుట్టి మూడునాళ్ళులేదు పొలతినత్త వాడకం - చిత్తమెరిగి నీ పనులు చేయనేర్చునా
వింటి కామాక్షమ్మ అతను అన్నమాటకు - విని ఊరకుంట నీకు అది ఉచితమా
తల్లి మరుగుచిన్నదాన్ని తనయ అన పంపరేమొ - తల్లికంటె మారుతల్లి నితనయనంపుడీ
శ్రీ వెంకటాచలా శ్రీపతిప్పుడలిగినాడు - అతివనంపకుంటె మనకు అది ఉచితమా
కౌగలించి నా సుతను గారవించి ముద్దుబెట్టి - పూలుకోయబోయి విభునిపొలతిదెస్తివా
కందదుంప వడినివుంచి చందనంపు బొమ్మవుంచి - తెల్లవరిబియ్యం వడి నిండ ఉంచిరి
పసుపు కుంకమ్మ చాల పణతివడినే ఉంచి - పల్లల్లరాసులు బళ్ళతోనె వెంటదోలిరి
మూడుకోట్ల ఏనుగూలు ముప్పయికోట్ల అశ్వమూలు - పదికోట్ల ఏనుగులు భద్రగజములు
నాభిమాణిక్యమూనునాలుగుదిక్కుల మెరయగాను-పక్షివాహనంబు రూపుడెక్కె భ్రమయగా
గరుడపచ్చల పల్లకెక్కి కామాక్షమ్మతాను - గరుడవాహనంబు యెక్కి కంచివరదుడు
తలుపూలువేయించి పేరూలుజెప్పించి - ఆశీర్వచనముచేసి అక్షంతలిచ్చిరి
వచ్చిన బంధుగులందరికిని వరుస కట్నాలిచ్చి - విందుజేసి వారినగరి పొందుకంపిరి
బంగరంపు మేడలోను పసిడిపాన్పుల మీద - అందమూగ పాన్పుపరచిరపుడు వరదకూ
పన్నీరు అత్తరూ పాన్పుపయిని చిలాకించి - మల్లెవిరజాజులూ సంపెంగలు జల్లిరి
బొంగరంపులావే పణతీ నీవువేగ రావే - కామినీ శోభరావె కలికి రావే
సుంకరీడుతోటి నీవు జూదమాడి ఓడితీవె - అంతధనము గెల్చుకోవె ఇందువదనా
పచ్చియాకు పోకులును పండుతెల్ల నాకులూను - తాంబూలమేసిరా దంపతులిద్దరూ
కోర్కతోను లింగంపల్లి గోపయారాము - వేర కరుణ కలిగియుంచెచాల కంచివరదుడూ.